సంపుటి :02 సంచిక :260 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 23, డిసెంబర్ 2025



## ఓసిటీలో క్రిస్మస్ వేడుకలు

### హాజరైన మంత్రి కొండా సురేఖ

వరంగల్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం వరంగల్ 'ఓ' సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2025 వేడుకలు జరిగాయి. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.

- అక్షరదర్బార్, వరంగల్

5



# గండ్ర సత్తెన్న గ్రామస్థులకు పెద్దన్న

### పిలిస్తే పలికే నేతగా.. నిజమైన ప్రజానేతగా గుర్తింపు

- సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు రాజకీయ ప్రస్థానం
- భూపాలపల్లి నియోజకవర్గ రాజకీయ యవనికపై తనదైన ముద్ర
- పంచాయతీ ఎన్నికల్లో 70% పంచాయతీల సర్పంచ్ పీఠాలు కైవసం
- పల్లె రాజకీయ నాడి తెలిసిన నేతగా `పల్లె పోరు`లో వ్యూహాలు
- అభ్యర్థుల ఎంపిక నుంచి గెలుపు వరకు వారి వెన్నంటే..
- కాలికి బలపం కట్టుకుని ప్రతి పంచాయతీలో ఎన్నికల ప్రచారం
- అసాధ్యమనుకున్న చోట కూడా తన మాటతీరుతో రెబల్స్ బెడదకు పరిష్కారం
- స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారు సైతం కాంగ్రెస్ పార్టీలోకి..

2

భూపాలపల్లి నియోజకవర్గ రాజకీయ యవనికపై ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు తనదైన ముద్ర వేస్తున్నారు. పల్లె రాజకీయాల నాడి తెలిసిన నాయకుడిగా ఆయన ఇటీవల మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అన్నీ తానై నడిపించారు. అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి, ప్రచారం వరకు అభ్యర్థుల వెన్నంటే ఉన్నారు. కాలికి బలపం కట్టుకుని తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను చుట్టేశారు. అసాధ్యం అనుకున్న చోటకూడా తనదైన వ్యూహంతో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి, ఒంటిచేత్తో పార్టీకి అఖండ విజయాన్ని అందించారు. అలా ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 70 శాతం పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్నారు. విపక్షాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, రెబల్స్ బెడదను చాకచక్యంగా పరిష్కరిస్తూ, ప్రత్యర్థులను సైతం తన వైపు తిప్పుకోగలిగే రాజకీయ చతురత ప్రదర్శించారు. తద్వారా నియోజకవర్గంలో తన పట్టు పెంచుకోవడంతోపాటు కాంగ్రెస్ పార్టీ కేడర్‌కు జవసత్వాలు ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో సరికొత్త జోష్ నింపారు. తద్వారా నియోజకవర్గంలో తిరుగులేని నేతగా తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## పొలంలో వ్యక్తి దారుణ హత్య

### రోడ్డుపై శవాన్ని వదిలిన దుండగులు

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో దారుణ హత్య ఘటన కలకలం రేపింది. బెరువాడ శివారు బోడమంచ్యా తండాలో మంగళవారం ఈ ఘటన వెలుగు చూసింది. భూక్య వీరన్న అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు పాశవికంగా హతమార్చారు. స్థానికుల కథనం ప్రకారం దుండగులు ముందుగా భూక్య వీరన్నను పొలంలోనే హత్య చేశారు. అనంతరం ఆధారాలు దొరకకుండా ఉండేందుకు లేదా భయ భ్రాంతులకు గురిచేసేందుకు శవాన్ని సమీపంలోని రోడ్డుపై వదిలేసి పారిపోయారు.

05






## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో 10 మంది మహిళలు
- అందరి తలలపై రూ.2.18 కోట్ల మేర రివార్డు
- భారీగా తుపాకులు, ఆయుధ సామగ్రి పోలీసులకు అప్పగింత
- వివరాలు వెల్లడించిన ఒడిశా డీజీపీ వైవీ ఖురానియా

05


## డెడ్ లైన్ 5

- 200 ఏళ్లు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు
- ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండా పనులు పూర్తి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
- మంత్రి సీతక్కతో కలిసి మేడారంలో అభివృద్ధి పనుల పరిశీలన

05



# గండ్ర సత్తెన్న..
# గ్రామస్తులకు పెద్దన్న



## పిలిస్తే పలికే నేతగా.. నిజమైన ప్రజానేతగా గుర్తింపు

- సర్పంచ్ నుంచి ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణరావు రాజకీయ ప్రస్థానం
- భూపాలపల్లి నియోజకవర్గ రాజకీయ యవనికపై తనదైన ముద్ర
- పంచాయతీ ఎన్నికల్లో 70%పంచాయతీల సర్పంచ్ పీఠాలు కైవసం
- పల్లె రాజకీయ నాడి తెలిసిన నేతగా `పల్లె పోరు`లో వ్యూహాలు
- అభ్యర్థుల ఎంపిక నుంచి గెలుపు వరకు వారి వెన్నంటే..
- కాలికి బలపం కట్టుకుని ప్రతి పంచాయతీలో ఎన్నికల ప్రచారం
- అసాధ్యమనుకున్న చోట కూడా తన మాటతీరుతో రెబల్స్ బెడదకు పరిష్కారం
- స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారు సైతం కాంగ్రెస్ పార్టీలోకి..

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి:** భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం. ఇంకా చెప్పాలంటే.. విసిరేసినట్లు ఉండే ప్రాంతం. నియోజకవర్గంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, శాయంపేట మండలాలు ఉంటాయి.

గణపురం మండలం లోని చెల్పూర్ వంటి మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడంలో ఎమ్మెల్యే ముఖ్యపాత్ర పోషించారు. అలాగే మండల కేంద్రాలైన గణపురం, మొగుళ్లపల్లి, రేగొండ, శాయంపేట పంచాయతీల సర్పంచ్ పదవులను సైతం కాంగ్రెస్ మద్దతుదారులే గెలుపొందేలా ఎమ్మెల్యే వ్యూహాలు రచించారు. కాంగ్రెస్ రెబల్స్‌గా పోటీలో నిలిచి గెలిచిన, స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థుల్లో ఇప్పటికే కొందరు కాంగ్రెస్ పార్టీలో చేర్చడంలో ఎమ్మెల్యే సఫలీక్రుతులయ్యారు.

### - సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం

గణపురం మండలంలోని బుద్ధారం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన గండ్ర సత్యనారాయణరావు రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలను చూశారు. ప్రజల మనిషిగా ఎదుగుతూ, వారి మద్దతుతో నేడు శాసనసభ్యుడి స్థాయికి చేరుకున్నారు. మొదటి నుంచి తన మూలాలు పల్లెల్లోనే ఉన్నాయని గుర్తుంచుకున్న గండ్ర పంచాయతీ ఎన్నికలను సవాల్‌గా తీసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను తన సొంత గ్రామంగా భావించి, కాలికిబలపం కట్టుకుని ఊరూరా పర్యటించారు. తెల్లవారుజామున నిద్రలేచింది మొదలు అర్ధరాత్రి వరకు జనాల మధ్యే గడుపుతూ, అభ్యర్థుల ఎంపిక నుంచి వారి విజయ తీరాల వరకు అన్నీ తానై వ్యవహరించారు. అభ్యర్థుల ఎంపిక నుంచి మొదలుకొని గెలుపు వరకు ఎమ్మెల్యే అన్నీ తానై వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి, రాజకీయాల్లో మొదటి నుంచి తనను వెన్నంటి ఉన్న వారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే అవకాశం కల్పించారు. కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్ పదవికి బరిలో దిగిన కాంగ్రెస్ మద్దతుదారులు పలువురు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో కీలకంగా వ్యవహరించారు.

### - ఒక కార్యకర్తలా అహర్నిశలు శ్రమ

పంచాయతీ ఎన్నికలు మొదటి విడత గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మండలాల్లో, రెండో విడత చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి మండలాల్లో, మూడో విడత శాయంపేట మండలంలో జరిగాయి. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ చేశారు. వారిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర విస్తృత ప్రచారం నిర్వహించారు. గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, భూపాలపల్లి, శాయంపేట మండలాల్లోని గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ఫలితంగా నియోజకవర్గంలోని సుమారు 70 శాతం గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా గెలుపొందారు. ముఖ్యంగా గణపురం మండలంలోని కీలకమైన చెల్పూర్ మేజర్ పంచాయతీతో పాటు గణపురం, మొగుళ్లపల్లి, రేగొండ, శాయంపేట వంటి మండల కేంద్రాల్లోనూ కాంగ్రెస్ జెండాను ఎగురవేయడంలో ఆయన సఫలీకృతమయ్యారు. ఒంటిచేత్తో సుమారు 70 శాతం పంచాయతీల్లో అభ్యర్థులను గెలిపించుకుని సర్పంచ్ పీఠంపై కూర్చోబెట్టారు. తద్వారా నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను బలోపేతం చేశారు.

**భూపాలపల్లి నియోజకవర్గ రాజకీయ యవనికపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తనదైన ముద్ర వేస్తున్నారు. పల్లె రాజకీయాల నాడి తెలిసిన నాయకుడిగా ఆయన ఇటీవల మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అన్నీ తానై నడిపించారు. అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి, ప్రచారం వరకు అభ్యర్థుల వెన్నంటే ఉన్నారు. కాలికి బలపం కట్టుకుని తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెను చుట్టేశారు. అసాధ్యం అనుకున్న చోటకూడా తనదైన వ్యూహంతో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి, ఒంటిచేత్తో పార్టీకి అఖండ విజయాన్ని అందించారు. అలా ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 70 శాతం పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్నారు. విపక్షాల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, రెబల్స్ బెడదను చాకచక్యంగా పరిష్కరిస్తూ, ప్రత్యర్థులను సైతం తన వైపు తిప్పుకోగలిగే రాజకీయ చతురత ప్రదర్శించారు. తద్వారా నియోజకవర్గంలో తన పట్టు పెంచుకోవడంతోపాటు కాంగ్రెస్ పార్టీ కేడర్‌కు జవసత్వాలు ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో సరికొత్త జోష్ నింపారు. తద్వారా నియోజకవర్గంలో తిరుగులేని నేతగా తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు.**

### చాకచక్యంగా
### రెబల్స్ బెడద నివారణ

**రాజకీయాల్లో తనకున్న అపార అనుభవంతో ఎమ్మెల్యే గండ్ర పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రెబల్స్ బెడదను చాకచక్యంగా పరిష్కరించారు. కొన్ని చోట్ల పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలిచిన రెబల్ అభ్యర్థులను, అలాగే ఏ పార్టీతో సంబంధం లేకుండా స్వతంత్రంగా గెలిచిన ప్రత్యర్థులను కూడా తనదైన శైలిలో ఒప్పించి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారు. వారిని విమర్శించకుండా, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చి తన పెద్దరికాన్ని చాటుకున్నారు. సోమవారం జరిగిన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. కొత్తగా కొలువుదీరిన సర్పంచులను అభినందించారు. గెలిచిన వారిని ఉత్సాహపరుస్తూనే, ఓడిన అభ్యర్థులకు రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, త్వరలో రానున్న పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని భరోసా కల్పించిన తీరు ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిజమైన 'డౌన్ టు ఎర్త్' లీడర్ అని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారంటే అతిశయోక్తేమీ కాదు.**



# నడికూడలో యువ సర్పంచుల హవా..

- రాజకీయాల్లోకి కొత్త ఉత్సాహంతో యువత ముందుకు..
- భవిష్యత్ తరానికి బాటలు..
- గ్రామపాలనలో పెరుగుతున్న యువరక్తం



భోగి శ్రీలత, సర్వాపూర్ సర్పంచ్



బండి రేణుక, చర్లపల్లి సర్పంచ్



మేకమల్ల వెంకటేష్ ముస్తాలపల్లి సర్పంచ్

అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలంలో నూతన సర్పంచుల ఎన్నికల ఫలితాలు రాజకీయాల్లో మార్పు సంకేతాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో యువకులు పోటీలో నిలిచి విజయం సాధించడంతో మండలంలో నూతన ఉత్తేజం నెలకొంది. గ్రామ పాలనలో యువత పాత్ర పెరగడం ద్వారా అభివృద్ధికి కొత్త దిశ దొరుకుతుందన్న ఆశలు బలపడుతున్నాయి. సోమవారం నడికూడ మండలంలో 14 మంది నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో రాయపర్తి గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్, ధర్మారం గ్రామ సర్పంచ్ భాషిక ఎల్లస్వామి, ముస్తాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక, సర్వాపూర్ గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత తదితరులు ఉన్నారు. ప్రత్యేకంగా విద్యావంతులైన యువ నాయకులు మేకమల్ల వెంకటేష్, భాషిక ఎల్లస్వామి, రాజా జగత్ ప్రకాష్ లు సర్పంచులుగా ఎన్నిక కావడం గ్రామ రాజకీయాల్లో కొత్త పుంతకు నాంది పలికినట్లుగా భావిస్తున్నారు. ఆధునిక ఆలోచనలు, అభివృద్ధి దృక్పథంతో యువ సర్పంచులు గ్రామాలను ముందుకు తీసుకెళ్తారన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నడికూడ మండలంలో యువ సర్పంచులు దిక్సూచిగా నిలిచి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్ది, రాబోయే తరాలకు రాజకీయాల్లోకి రావడానికి మార్గదర్శకులుగా నిలుస్తారని చర్చ జరుగుతోంది.



భాషిక ఎల్ల స్వామి, ధర్మారం సర్పంచ్



రాజా జగత్ ప్రకాష్ రాయపర్తి సర్పంచ్





## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన బీరవోలు వేణుగోపాల రెడ్డి కుటుంబం చిట్యాల గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం ప్లేట్లు, గ్లాసుల పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. మనం ఎక్కడ ఉన్నా మన దేశం, మన ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచించడం నిజంగా ప్రశంసనీయమని పేర్కొంటూ, పాఠశాల తరపున వేణుగోపాల రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళాదేవి, సదయ్య, ఉస్మాన్ అలీ, కూచనపల్లి శ్రీనివాస్, రాం నారాయణ, సుజాత, శంకర్, బుజ్జమ్మ, వార్డు మెంబర్ తౌటం నవీన్‌తో పాటు గ్రామస్తులు మేడిపల్లి శ్రీనివాస్, జెట్టి కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

అక్షర దర్బార్, మహబూబాబాద్ :పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రైతు వేషధారణలో పాల్గొని పొలాల్లోకి వెళ్లి వ్యవసాయ పనులు, పంటల సాగు విధానాలు, నీటి పారుదలపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, ప్రసంగాల ద్వారా రైతుల గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోన కంచి రామకృష్ణ మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నుముక అని, రైతు లేనిదే మన జీవనం సాధ్యం కాదని పేర్కొన్నారు. అనంతరం రైతులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, మమతతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

అక్షర దర్బార్, వరంగల్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజీ రామ్ జీ) చట్టాన్ని తీసుకువచ్చిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేసి ఎంజీఎన్‌రేగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంసీపీఐ(యు), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్లకార్డులతో నిరసన చేపట్టి చట్ట ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా నగర సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ఏరియా కార్యదర్శులు మహమ్మద్ మెహబూబ్ భాష పరిమళ గోవర్ధన్ రాజు ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య సిపిఐ నగర నాయకులు జన్ను రవి జాన్ పాల్ చిట్యాల సువర్ణ లలిత తదితరులు పాల్గొన్నారు.



## రైతులను సన్మానించిన వేదవ్యాస విద్యార్థులు

అక్షర దర్బార్, వెంకటాపూర్ : జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వేదవ్యాస ఉన్నత పాఠశాల విద్యార్థులు రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువుతో పాటు పంటలపై అవగాహన పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు సూచించారు. విద్యార్థులు ఆయిల్ ఫామ్ పంటలను ప్రత్యక్షంగా పరిశీలించి, పంటల సాగు విధానం, నీటి వినియోగం, దిగుబడి, మార్కెటింగ్ అంశాలపై రైతుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. రైతులు వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా లాభదాయకమైన వ్యాపారంగా మలచుకోవాలని, ఆధునిక సాంకేతికత, నూతన ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు రైతులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8, 9, 10 తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు రామ చందర్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పట్ల బాధ్యతతో పోలీసులు వ్యవహరించాలి

**: డీసీపీ అంకిత్ కుమార్**

అక్షర దర్బార్, దుగ్గొండి : పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతతో, మర్యాదగా వ్యవహరించాలని వరంగల్ తూర్పు డీసీపీ అంకిత్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన దుగ్గొండి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటారు. అనంతరం ఆయుధాల నిలయం, రికార్డులను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, సన్నిత కౌంటర్ సిబ్బంది వారికి పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి రూరల్ సీఐ సాయిరామన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు గీతాంజలి విద్యార్థుల చేయూత

అక్షర దర్బార్, నర్సంపేట : వికలాంగులకు ఆశ్రయం కల్పిస్తున్న RRITODD సంస్థకు గీతాంజలి విద్యాసంస్థ విద్యార్థులు రూ.38వేల విరాళం సేకరించి అందించారు. మానవతా విలువలతో విద్యార్థులు స్వచ్ఛందంగా తల్లిదండ్రులు, బంధుమిత్రుల సహకారంతో ఈ విరాళాన్ని సమకూర్చారు. క్రిస్మస్ వేడుకల అనంతరం విరాళాన్ని సంస్థ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ఎం. రాజేష్ విద్యార్థుల సేవాభావాన్ని అభినందించారు.



# కేటీపీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్ప్ టు నీడ్ గ్రూప్ – కేటీపీపీ కానిస్టేబుల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 42 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర రక్త అవసరాలను తీర్చడంలో ఈ శిబిరం కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి ఆసుపత్రి వైద్యులు సంపూర్ణ సహకారం అందించారు. ముఖ్యంగా డాక్టర్ అక్షయ్, ఆయన సిబ్బంది రక్త దాతలకు మెరుగైన వైద్య సేవలు, ఆతిథ్యం అందించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కట్టుకోజు సాంబమూర్తి, రంజిత్, వేముల కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పశు సంపదను పెంపొందించుకోవాలి

## : సర్పంచ్ కొలుగూరి సుజాత

అక్షర దర్బార్, దుగ్గొండి : అంతరించిపోతున్న పశుసంపదను పెంపొందించుకుని గ్రామస్థులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రేకంపల్లి గ్రామ సర్పంచ్ కొలుగూరి సుజాత అన్నారు. మంగళవారం పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మంపేట వెటర్నరీ డాక్టర్ బాలాజీ సిబ్బందితో కలిసి జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. నట్టల నివారణ వల్ల జీవాల ఆరోగ్యం మెరుగుపడి వేగంగా పెరుగుదల సాధ్యమవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 11వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

## : సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం రామ్ నగర్ 11వ వార్డు అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య మంగళవారం వార్డు సమస్యలను పరిశీలించారు. వార్డు సభ్యురాలు వేల్పుల లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, 4వ వార్డు సభ్యులు తౌటం నవీన్, పంచాయతీ కార్యదర్శి రవి తదితరులతో కలిసి బోర్డులు, పార్కులు, ఓపెన్ జిమ్ కోసం స్థలాలను చూడటం, మరుగుదొడ్లు, లైటింగ్, సైడ్ డ్రైనేజ్ వంటి సమస్యలపై ప్రజలతో చర్చించారు. కార్యక్రమంలో వేల్పుల రాజు కుమార్, మైదం శ్రీకాంత్ నాగరాజు, ప్రణీత్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి

## : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి : సింగరేణి సంస్థ 137వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సభలో ఆయన సింగరేణి బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంస్థ ఆధునికీకరణ, సాంకేతిక అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని చెప్పారు. అంతేకాక, భవిష్యత్తులో కూడా సింగరేణి మరింత ప్రగతి సాధించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో డాక్టర్



బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, జెండావిష్కరణ, కేక్ కట్, చిన్నారుల నృత్యాలు, ఉత్తమ ఉద్యోగుల సన్మానం వంటి కార్యక్రమాలు జరిగింది.



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లు పనిచేయాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల: కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన నడికూడ మండలం పులిగిల్ల, వరికోల్, నర్సక్కపల్లి గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల వరకు పార్టీలే ఉంటాయని, అనంతరం అందరూ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి



కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఏరియా ఆస్పత్రిలో టీబీ స్క్రీనింగ్ క్యాంపు

అక్షరదర్బార్, పరకాల: టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పరకాల ఏరియా ఆసుపత్రిలో టీబీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో అప్పయ్య, జిల్లా టీబీ నియంత్రణాధికారి డా. హిమబిందు ఆధ్వర్యంలో ఈ క్యాంపులు కొనసాగుతున్నాయి. మంగళవారం కమలాపురం మండలం శనిగరం గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు 23 మంది టీబీ పాజిటివ్ రోగులకు ఎక్స్‌రేలు చేయగా, మొత్తం 4002 ఎక్స్‌రేలు, 1550 టెస్టులు నిర్వహించి అవసరమైన మందులు అందించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. గౌతమ్ చవాన్ తెలిపారు. ఈ




కార్యక్రమం వల్ల హనుమకొండ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

# హత్య కేసులో 9 మంది నిందితులకు జీవిత ఖైదు

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం: కాటారం మండలం గంగారం గ్రామంలో భూ తగాదాల నేపథ్యంలో 2021లో జరిగిన హత్య కేసులో సెషన్స్ కోర్టు, న్యాయమూర్తి సిహెచ్. రమేష్ బాబు, 9 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కాటారం మండలం గంగారం గ్రామంలో కొంతకాలంగా భూమి తగాదాల విషయమై ఇరు వర్గాల మధ్య తరచూ గొడవలు జరుగుతుండగా నిందితులు లావుడ్య మహంకాళి, లావుడ్య భాస్కర్ నాయక్, లావుడ్య సర్దార్ నాయక్, లావుడ్య బాపు నాయక్, కౌసల్య (భార్య), లావుడ్య సారయ్య నాయక్, బాబు నాయక్, లావుడ్య సమ్మయ్య, అజ్మీర రాజ్ కుమార్ 2021 జూన్ 19న ఉదయం మాంజా నాయక్ తన కుమారులతో పత్తి చేనులో పనులు చేసుకుంటుండగా నిందితులు గొడ్డళ్లు, కర్రలు పట్టుకుని కారం చల్లుతూ మాంజా నాయక్, అతని కుమారులు సారయ్య నాయక్, భాస్కర్ నాయక్ పై దాడి చేశారు. ఈ దాడిలో మాంజా నాయక్, అతని ఇద్దరు కుమారులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో కుమారుడు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో కోర్టు 9 మంది నిందితులను దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.31వేల జరిమానా విధించింది. ఈ కేసు దర్యాప్తులో అప్పటి డీఎస్పీ బోనాల కిషన్ పర్యవేక్షణలో ఎస్ఐ సాంబమూర్తి, సీడీవో కె. రమేష్, లైజనింగ్ ఆఫీసర్ జి. వెంకన్నలు కీలకంగా పనిచేశారు. వారి సమర్థవంతమైన సేవలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.



# ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

నర్సంపేట రూరల్, అక్షర దర్బార్ : భారతదేశంలో ఆర్థిక సంస్కరణల పితామహుడిగా భారత మాజీ ప్రధాని పాములపర్తి నరసింహారావు చరిత్రలో నిలిచాడని లక్నేపల్లి సర్పంచ్ ఐలోని రజిత అశోక్ అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జన్మస్థలమైన నర్సంపేట రూరల్ మండలం లక్నేపల్లి గ్రామంలో పీవీ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో పీవీ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పీవీ నరసింహారావును ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో పనయించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# మల్లక్కపేట ఆలయంలో మాలల టెండర్

## రూ.8.23 లక్షలకు పలికిన టెండర్

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం మల్లక్కపేట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం మాలల టెండర్‌ను ఆలయ ఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టెండర్ ఈ ఏడాది గత ఏడాదితో పోలిస్తే రూ.1.43 లక్షలు అధికంగా పలికినట్లు ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంభీరు మహేందర్ మాట్లాడుతూ, గత సంవత్సరం రూ.6.80 లక్షలకు టెండర్ దక్కగా, ఈసారి రూ.8.23 లక్షలకు పలికిందని తెలిపారు. భక్తుల సంఖ్య పెరగడం వల్లే టెండర్ మొత్తం పెరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాటూరి జగన్నాథచార్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డెడ్ లైన్ 5

- 200 ఏళ్లు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు
- ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండా పనులు పూర్తి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
- మంత్రి సీతక్కతో కలిసి మేడారంలో అభివృద్ధి పనుల పరిశీలన

అక్షరదర్బార్, మేడారం: మేడారం జాతరను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్రమంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ, ఆలయ ఫ్లోరింగ్ పనులను, ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను, మేడారంలో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు, రాత్రి నిర్మాణ పనులు, సివిల్ వర్క్స్, గద్దెల చుట్టూ గ్రిల్స్, ప్రాకారం బయటి వైపు సీసీ రోడ్ల పనులు డిసెంబర్ 31లోపు, ఇతర పనులు జనవరి 5లోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. ప్రధాన ద్వారం పనులు కూడా జనవరి 5లోపు పూర్తిచేయాలని, అధికారులు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణం గద్దెల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా త్వరితగతిన లైటింగ్ పనులను పూర్తి చేయాలని, రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని అన్నారు. కోట్లాదిమంది భక్తులు వచ్చే జాతరకు సంబంధించిన కార్యక్రమాలను ప్రభుత్వం బ్రహ్మాండంగా నిర్వహిస్తుందని, గతంలో కంటే కూడా 200 శాతం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు పట్టుదలతో 31వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని, భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపద్యంలో పోలీస్ శాఖ ఆర్ అండ్ బీ అధికారులు సమన్వయంతో పని చేయాలని, వన దేవతల ఆశీసులతో పనులు సాఫీగా సాగుతున్నాయని అన్నారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను విజయవంతం చేయాలని ఎంపీ బలరాంనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్అండ్ బీ, పీఆర్ ఈఎన్సీ, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో 10 మంది మహిళలు
- అందరి తలలపై రూ.2.18 కోట్ల మేర రివార్డు
- భారీగా తుపాకులు, ఆయుధ సామగ్రి పోలీసులకు అప్పగింత
- వివరాలు వెల్లడించిన ఒడిశా డీజీపీ వైవీ ఖురానియా

అక్షరదర్బార్, మల్కాన్ గిరి: ఒడిశాలోని మల్కాన్గిరి జిల్లాలో మంగళవారం 22 మంది మావోయిస్టు పార్టీ దళ సభ్యులు ఆ రాష్ట్ర డీజీపీ వైవీ ఖురానియా సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 10 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో ఒక డివిజనల్ కమిటీ సభ్యురాలు (డీసీఎం), ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎంలు) కీలక నేతలు కూడా ఉన్నారు. వీరందరిపై కలిపి మొత్తం రూ.2.18 కోట్ల మేర రివార్డు ఉన్నట్లు డీజీపీ ప్రకటించారు. మావోయిస్టులు ఈ క్రమంలోనే తమ వద్ద ఉన్న భారీ ఆయుధ సామగ్రిని పోలీసులకు అప్పగించారు. వాటిలో ఒక ఏకే-47 రైఫిల్, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఒక ఎస్ఎల్ఆర్, ఐదు 303 రైఫిళ్లు, 150 రౌండ్ల తూటాలు, 13 టిఫిన్ బాంబులు, 20 కిలోల పేలుడు పదార్థాలు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో ఎక్కువ మంది ఛత్తీస్గఢ్ ప్రాంతానికి చెందిన వారే అయినప్పటికీ, వీరంతా ఒడిశా సరిహద్దుల్లోని దండకారణ్యం, ఏవోబీ (ఆంధ్రా-ఒడిశా బోర్డర్) ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీకి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో, పోలీసులు 'ఆపరేషన్ కగార్' వంటి గాలింపు చర్యలను ముమ్మరం చేసిన సంగతి తెలిసిందే. భద్రతా బలగాల నుంచి మావోయిస్టులపై ఒత్తిడి పెరగడం, పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం తగ్గడం, అలాగే ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పునరావాస పథకాలకు పట్ల ఆకర్షితులై పోలీసుల ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. తాజా పరిణామంతో ఏవోబీ ప్రాంతంలో మావోయిస్టుల బలం మరింత క్షీణించిందని డీజీపీ పేర్కొన్నారు.



# ఓసిటీలో క్రిస్మస్ వేడుకలు

**- హాజరైన మంత్రి కొండా సురేఖ**

అక్షరదర్బార్, వరంగల్; వరంగల్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ 'ఓ' సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2025 వేడుకలు జరిగాయి. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన స్వంత ఖర్చుతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఫాస్టర్లందరికి దుస్తులు అందజేశారు. అనంతరం క్రైస్తవులకు విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, కార్పొరేటర్లు భోగి సువర్ణ, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో వ్యక్తి దారుణ హత్య

**- రోడ్డుపై శవాన్ని వదిలిన దుండగులు**




అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో దారుణ హత్య ఘటన కలకలం రేపింది. బెరువాడ శివారు బోడమంచ్యా తండాలో మంగళవారం ఈ ఘటన వెలుగు చూసింది. భూక్య వీరన్న అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు పాశవికంగా హతమార్చారు. స్థానికుల కథనం ప్రకారం దుండగులు ముందుగా భూక్య వీరన్నను పొలంలోనే హత్య చేశారు. అనంతరం ఆధారాలు దొరకకుండా ఉండేందుకు లేదా భయభ్రాంతులకు గురిచేసేందుకు శవాన్ని సమీపంలోని రోడ్డుపై వదిలేసి పారిపోయారు. మంగళవారం ఉదయం గ్రామస్తులు రోడ్డుపై శవాన్ని గమనించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ హత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పాత కక్షలా లేక ఇతర వ్యక్తిగత విభేదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హత్యతో బోడమంచ్యా తండావాసులు భీతిల్లుతున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ

అక్షర దర్బార్, చిట్యాల : తిరుమలపురం గ్రామానికి చెందిన గోల్కొండ కుమారస్వామి మృతి చెందగా, కుటుంబ సభ్యులను చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. అనంతరం గోపాలపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన పాలిక రమణచారి కుటుంబానికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నె సురేష్, ఉప సర్పంచ్ నల్ల అశోక్, స్థానిక నాయకులు శంషుద్దీన్, దుర్గప్రసాద్, పిట్ట సురేష్, చేరాల సదానందం, నల్ల నవీన్, పోశాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిడిసిల్ల గడ్డ.. నైనాకంటి అడ్డా..

- హ్యాట్రిక్ విజయం సాధించిన "నైనాకంటి"

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : మొగుళ్ళపల్లి మండలం పిడిసిల్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో నైనాకంటి మమత సర్పంచిగా హ్యాట్రిక్ విజయం సాధించారు. పిడిసిల్లలో మొత్తం 8 వార్డులలో 7 వార్డులు నైనాకంటి కుటుంబానికి దక్కాయి. గతంలో నైనాకంటి రంగారెడ్డి 7 ఏళ్లపాటు సర్పంచ్గా కొనసాగిన తర్వాత, తన రాజకీయ వారసత్వాన్ని కొనసాగించిన నైనాకంటి ప్రభాకర్ రెడ్డి కూడా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇప్పుడు సతీమణి మమత సర్పంచుగా ఎన్నికై గ్రామ ప్రజల హృదయాలను గెలిచారు. 2023లో పిడిసిల్ల గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు పొందడం గమనార్హం.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

*డిజిటల్ విప్లవంలో భాగంకండి!*

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : aksharadarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915